కథ

# చెరసాల చెలగాటాలు



పాండ్రంకి సుబ్రమణి

వేదగిరి వ్యాసారావు కలసి ప్రిజిన్ క్లినిక్కులో రక్తపరీక్షలు చేయించుకుని ఒకరి తరువాత ఒకరు బయటకు వచ్చారు. వాళ్ళలా వచ్చీ రావడంతో వాళ్ళ మధ్యకు వచ్చి నిల్చున్నాడు కానిస్టేబుల్ - బయల్దేరండన్నట్టు నిశితంగా చూస్తూ.

ప్రిజిన్ క్లినిక్కు ఆవరణంలో ప్రాణపూర్ణమైన గాలి విచ్చల విడిగా వీస్తుంది. స్వేచ్ఛగా వీస్తూన్న గాలిని గుండెల నిండా నింపుకొని అదో విధమైన తన్మయత్వానికి లోనవుతూ తిరిగి చూసాడు వేదగిరి. వ్యాసారవు కానిస్టేబుల్ అలికిడ్ని యే మాత్రమూ లక్ష్యపెట్టకుండా ఎక్కిడిన విల్లులా నిటూరుగా నిల్చుని అటే చూస్తున్నాడు. కొన్ని క్షణాలు పోనిచ్చి, అదోలా ముఖం పెట్టి చూస్తున్న కానిస్టేబుల్ వైపు ఓ చిర్నవ్వు విసిరి, యిక కదలమన్నట్టు చేయి పట్టుకొని లాగాడు వేదగిరి.

ఇద్దరూ సెల్‌లోకి చేరుకున్న తర్వాత వేదగిరి నిర్వికారంగా చూస్తూ అన్నాడు- "నీతో ఓ విషయం చెప్పాలోయ్. ఇక్కడ కాదు. బయటకు తీసుకెళ్ళి కామాటి పనులు అప్పజెప్తారు చూడు - అప్పుడు." వ్యాసారావు సెల్‌మేటు ముఖంలోకి ఓసారి చూసి ఊరుకున్నాడు. అతడు తనతో దేనిగురించి మాట్లాడబోతున్నాడో అందీ అందనంత ఊహించగలిగాడు.

అనుకున్నట్టు రహదారిని వెడల్పు చేయడానికి తోటను విస్తరించడానికి మట్టిగుట్టలు చదును చేస్తున్నప్పుడూ - ఇద్దరూ గడ్డ పారలు క్రింద ఉంచి వార్డెన్‌కి ఓ మాట చెప్పి మంచినీళ్ళటాంకర్‌వేపు

నడిచారు.

మొదట చన్నీళ్ళతో ముఖాలు కడుక్కొని దూరాన ఖంగు ఖంగున నేలనుతవ్వుతూన్న తోటి ఖైదీల సమూహం వేపు ఓసారి నింపాదిగా చూసి లోటాలను నింపుకున్నారు. చెట్టుక్రింది చప్టాపైన కూర్చొని మంచినీళ్ళతో గొంతులు తడుపుకున్నప్పుడు వేదగిరి విషయాన్ని లేవదీసాడు. "నువ్వు మాబోటివాడివి కావు. ఆలోచనాపరుడివి. తాత్విక చింతనా పరుడివి. ఏ మనిషి అయితే తన ఇంద్రియాలను అదుపులో ఉంచుకోలేడో – అటువంటి మనిషి బాహ్య శక్తులకు బానిసగా మారుతాడన్నావు. ఎట్టకేలకు మృగజాతిలోకి చేరిపోతాడన్నావు. ముఖ్యంగా మనస్సు గాని మలినమైతే స్థిరత్వం కోల్పోతుంది. అటువంటి నిలకడ లేని మనస్సుతో ఆత్మావలోకనం సిద్ధించదన్నావు. మనోనిగ్రహాన్ని సాధించి అరిషడ్వర్గాలను జయించాలన్నావు. ఆ వ్యక్తీకరణ మనసుని తాకింది. నా బ్రతుకు బాటలో వెలుగునిచ్చింది. ఇటువంటి విషయజ్ఞానం నా యుక్తవయసులో నాకెవరైనా నేర్పి ఉంటే నేనానాడు మందు మత్తులోతేలి అదుపు తప్పి క్షణికావేశంలో కొట్టుకు పోయి నా బిజినెస్ పార్టనర్‌ని హతమార్చి ఉండేవాడిని కాను. నమ్ముకొన్న ముసలి తల్లిదండ్రులకు, భార్యాబిడ్డలకు దూరమయి చీకటి జీవితంలోకి ప్రవేశించి ఉండేవాణ్ణి కాను. ఇంతా చెప్పి మరి నువ్విప్పుడు చేస్తున్నదేమిటి?"

"నేనేం చేసానని?"

"ఇంకా చేయలేదు. త్వరలో చేయబోతున్నావు. నువ్వు చేయబోతున్న దేమిటో తేల్చేముందు నీ గతాన్ని నీ ముందొకసారి ఆవిష్కరిస్తాను. నీ ముగ్గురు కూతుళ్ళూ కళ్ళముందు కనిపించేలా చేస్తాను. పనుండి మీ బాసు నిన్ను వాళ్ళింటికి పంపించినప్పుడల్లా బాసు పెళ్ళాం నిన్ను ఒరుసుకుని సతాయించేది. కేళీ కోలాహలంలో మత్తు ఎక్కించేలా అల్లుకోవడానికి ప్రయత్నించేది. పెళ్ళాం పోయి సింగిల్‌గా ఉన్న కారణాన కొన్నాళ్ళకు కరిగావు. మోహానికి దాసోహం పలికావు. ఈ నేపథ్యంలో ఒక రోజు నీకూ నీ బాసుకీ మధ్య జరిగిన పెనుగులాటలో నీవు ఆత్మరక్షణార్థం అతడి నడినెత్తిన ఒక దెబ్బ కొట్టావు ఆ దెబ్బ కరాటే పిడి గుద్దేమో మీ బాసు ఆ వేగానికి తట్టుకోలేక నేలకొరిగాడు. ఆస్పత్రిలో ప్రాణాలొదిలాడు. దాని పర్యవసానంగా మొదట పోలీసుస్టేషనులోనూ – ఆ తరువాత కోర్టులోనూ యేం జరిగింది? ఏమీ ఎరుగని నంగనాచిలా కళ్ళనీరు నింపుకొన్న మీ బాసు సతీమణి నీకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పింది. దాని ఫలితం – తల్లి లేని ముగ్గురు కూతుళ్ళనూ వయో వృద్ధురాలైన అత్తగారికి అప్పజెప్పి రౌడీషీటర్ల గుంపులోకి చేరావు. నేను చెప్పిందంతా కరెక్టేనా?" జేవురించిన ముఖంతో తలూపుతూ వ్యాసారావు ఖైదీలను అదమాయిస్తున్న వార్డెన్‌ల వేపు చూసాడు. ఎక్కువ కాలం జైలు సిబ్బంది మధ్య జైలు జీవితం గడపటం వల్ల వేదగిరి వార్డెన్‌లకూ అసిస్టెంటు జైలర్లకూ చేరువయ్యాడు. కాస్తో కూస్తో చేతి చమురు గల వ్యక్తి కావడానికి, ఋతుకాలానికి సరిపడ ఆవకాయ పచ్చళ్ళూ, నిమ్మకాయ పచ్చళ్ళూ అందిస్తూ ఉండటాన వేదగిరికి వార్డెన్‌లందరితోనూ సత్సంబంధా లున్నాయి. అంచేత అతడి ఉనికిని మరీ క్షుణ్ణంగా గమనించకుండా ముఖాలు చాటేసుకుంటారు. "తలూపితే చాలదు – ఇటు చూసి చెప్పు. అంతమందిలోనూ నువ్వంతగా ఆబగా తేరిపార చూస్తున్నది ఆ ప్రభావతినే కదూ ?"

"ఐ స్టిక్ టు మైగన్స్ – నేనావిడ వేపు చూస్తున్న మాట వాస్తవమే ! కాని ఆశగా కాదు. ఆబగా అంతకంటే కాదు."

"సరే – అలాగే అనుకుందాం. అసలామె గురించి నీకేమి తెలుసు?"

"తెలుసు."

"కాదు. ఈ షణ్మాత్రమూ నీకు తెలియదు – వంపులుతిరిగే ఆవిడ అంగసౌష్టవం తప్ప. మనతో పాటు మెసిలే మగ ఖైదీల గురించే నీకంతగా తెలియదు. అటు ఎక్కడో బ్యారెక్సులోఉంటున్న ఆడఖైదీల గురించి నీకెలా తెలుసు. వ్యాసరావు రవంత మౌనం దాల్చి అందరి ఆడ ఖైదీల గురించీ నాకు

# హాస్య చినుకులు

"ఆ రాము అతిజాగ్రత్తపరుడని ఎందుకు అంటున్నావు !"

"బస్సులో ఎప్పుడు ప్రయాణం చేసినా అత్యవసరం ద్వారం దగ్గరే కూర్చుంటాడురా !

"ఆపరేషన్ థియేటర్‌లో టి.వి.సీరియల్ పెట్టారేంటి డాక్టర్ ?"

"మత్తుమందు ఇచ్చే డాక్టర్ రాలేదు. అందుకనే ఈ ఏర్పాటుచేశా !"

"దేనిలోనూ ఫస్టు రావేమిటిరా నువ్వు !"

"బెల్ కొట్టగానే ఫస్టు నేనే ఇంటికొస్తాను తెలుసా !"

ప్రియురాలు : మీరు నాకోసమైనా తాగడం మానలేరా ?

ప్రియుడు : కానీ డార్లింగ్ నేను నీకోసం ఎప్పుడూ తాగలేదే.

అమ్మాయి : నువ్వు నిజంగా గుడ్డివాడివేనని నమ్మడమెలా ?

బిచ్చగాడు : కావాలంటే పదిరూపాయలిచ్చి ఇరవై రూపాయలని చెప్పండి. నమ్మేసి వెడతా.....

టీచర్ : (బెదిరింపుగా) పిల్లలూ ! మీరంతా గొడవ చేస్తే నేను పాఠం ఆపేస్తా.....

ఓ విద్యార్థి : మీరు పాఠం ఆపేస్తే ఏ గొడవా వుండదు సార్ !

ఓ ఆసుపత్రిలో ఓ ముగ్గురు భర్తలు, తమ భార్యలకు ఏ బిడ్డ పుడుతుందో అని ఆత్రుతతో చూస్తున్నారు.

ఇంతలో నర్సు వచ్చి మీలో ఒకరికి నల్లపిల్లాడు పుట్టాడంది.

అందులో ఒకతను నేను తెలుపు, మా ఆవిడ తెలుపు కనుక ఆ బిడ్డ నాది కాదు.

రెండవవాడు 'నాదీ అయ్యుండదు ఎందుకంటే మా ఇంట్లో అందరూ తెలుపురంగువారే.

మూడోవాడు ఆ బిడ్డ నాదే. ఎందుకంటే మా ఆవిడ ఏదీ మాడ్చకుండా ఉండదు.

– వై.కె.మూర్తి

తెలియకపోవచ్చు. ప్రభావతి గురించి తెలుసుకున్నాను.'' అన్నాడు. "నేనదే మళ్ళీ అంటున్నాను. నీకేమీ తెలియదు. ఆమె చాలా రఫ్ అండ్ రఫ్ అయిన లేడీ. కొన్నిసార్లు డేంజరస్‌గా కూడా బిహేవ్ చేస్తుంది" అది గుర్తుంచుకో. "ఇటువంటి చోట్ల ఆడవాళ్ళు అప్పుడప్పుడు డేంజరస్‌గా బిహేవ్ చేయడం అవసరం కూడాను.''

"అలాగా ! అయితే ఇది విను. మొన్నేమి జరిగిందో తెలుసా - ఆడ ఖైదీల బ్యారెక్సులోకి వెళ్ళిన పదవ నెంబరు వార్డెన్ చేతులు ఆమెను అనుకోకుండా తగిలాయట కావాలనే ఒరుసుకుంటూ వెళ్ళాడని గీపెడ్తూ చేతిలోని తపేలాని విసిరికొట్టింది. వార్డెన్ బుర్ర బ్రద్దలయినంత పనయింది. రక్తం యేరులై పారింది" అప్పుడు వేదగిరి మాటలకు వ్యాసారావు అడ్డు వచ్చాడు - "నువ్వు మరీ కన్సర్వేటివ్‌గా మాట్లాడ కోయ్ వేదగిరీ ! ఊరికే ఒరుసుకుంటూ పోతే ఆమె అంతగా రియాక్టవుతుందా !" "కావాలనే తాకాడనుకో. ఇంత వొయ్‌లెంట్‌గా రియాక్టు కావడమా ! ఇదేమిటి తిరుపతి పుణ్యక్షేత్రమా! ఇక్కడి భూమీ, నేలా, గాలీ నేరపూరిత వాతావరణంతో నిండినవే కదా ! పెళ్ళయిన ఆవిడ ఆ పాటి అర్థం చేసుకొని అలవోకగా టేకల్ చేసుకుపోవద్దా ! ఆవిడ చూపిన అవసర బుద్ధికి ఆమె యెదుర్కొన్న పర్యవసానం యేమిటో తెలుసా - మూడు రోజుల పాటు యేకాంత వాస కన్‌ఫైన్ మెంటులో ఉంచారు. ఫీవర్‌తో మెలికలు తిరిగిపోతున్నప్పుడు తీసుకెళ్ళి హాస్పిటల్‌లో పడేసారు. అందరికీ యిచ్చినట్టు ఆమెకు ఆ యేడాది ఫ్రిజన్ పీరియడ్‌లో రెమిసన్ యివ్వలేదు. సరే - అసలు విషయానికి వస్తే ఆవిడ మాత్రం పుణ్యవతా ? అసలీవిడ చేసిన ఘనకార్యమేమిటంట ? అప్పటికే పెళ్ళయిన వాణ్ణి చెంగున ముడేసుకుని తిరుపతిలో పెళ్ళాడి వచ్చింది. ఇదేమిటని అడగటానికి వచ్చిన మొదటి భార్యనీ ఆవిడ తల్లిదండ్రుల్నీ దుడ్డుకర్రతో కొట్టి ఆస్పత్రిపాలు చేసింది. ఏ మాత్రమూ సెన్స్ ఆఫ్ గిల్ట్ లేని ఆడది!''

"ఇంతకూ అక్కడ జరిగిందేమిటో మనకు పూర్తిగా తెలియదు కదా !" ఆ మాట విని వేదగిరి కనురెప్పల్ని రెపరెపలాడించాడు. అటు జైలు సిబ్బందీ - ఇటు ఖైదీ రౌడీలు లొట్టలు వేస్తూ పోటీ పడుతున్న జగమెరిగిన నెరజాణ కోసం ఈ వెంపర్లాట ఏమిటి! "ముక్కూ మొఖం యెరగని ఓ ఖైదీ ఆడదానిపై ఎంతటి నమ్మకం !" స్వగతంలా అన్నాడు వేదగిరి. "నమ్మకం కాదు. ఓ సదభిప్రాయం. అంతే ! ఎటూ ఆవిడ ప్రస్తావన నువ్వే తెచ్చావు గనుక, నా కోసం ఒక పని చేయి." ఉ- అని బదులిచ్చాడు వేదగిరి. "నాకు మరొక జన్మ ఉంటుందో లేదో నాకు తెలియదు. ఒకవేళ మరో జన్మ కలిగినా స్వర్గాన ఉన్న నా అన్నపూర్ణను చూడగలనో లేదో తెలియదు కాబట్టి కొన్ని పనులు ఈ జన్మలోనే చేసి ముగించాలి.

"అందుకని ?"

"నేనొక మారు ప్రభావతిని చూడాలి. ఆ యేర్పాటు నువ్వేచేయాలి"

"ఎందుకంట ?"

"నేనది ఆవిడతోనే తేల్చాలి. ఆ తరువాత నీకు చెప్తాను. ఐ ప్రామిస్".

వేదగిరి యేమీ అనలేదు. మిలమిల మెరిసే ఎరుపురంగుతో పొడవుగా పొందికైన యవ్వన శరీరంతో - నిండైన నగుమోముతో క్లినిక్ ఆవరణలో ఎదురైన ప్రభావతి ముఖం కళ్లముందు మెదలింది. బ్రహ్మకైన తగులు రిమ్మతెగులు అన్న చందాన వ్యాసారావు రోజులు బాగాలేనట్లున్నాయి. అసలు కలుసుకోవాలన్నకబురు అందిన వెంటనే ఆ రౌడీఖైదీ ఎలా స్పందిస్తుందో ! ఊరు ఊరంతా అరచి పిలిచి ఏ విధంగా రంకెలు వేస్తుందో ! విషయం జైలరు చెవులదాకా వెళ్తే ఇక సంగతులంతే మరి !

ఖాళీ లోటాను బల్లపైనుంచి కదలబోతున్న వ్యాసారావుని ఆపాడు వేదగిరి. "గొప్ప విషయాలు ఎంత నిరాడంబరంగా ఉంటాయో- సాహిత్యంలో నోబెల్ బహుమతి అందుకున్న సర్ విన్‌స్టన్ చర్చిల్ అన్న మాటల్లో చెప్పాలనిపిస్తుందోయ్ !"

"ఆ మాటల్ని నేనే ఓసారి చెప్పినట్టు గుర్తు"

"కావచ్చు. ఇప్పుడొకమారు మననం చేసుకోవాలనిపిస్తుంది".

"ఉఁ"

"ఉదాత్తమైన మహోన్నతమైన విషయాలు అతి నిరాడంబరంగా ధ్వనిస్తాయి. ఒకే ఒక మాటలో వ్యక్తీకరించడానికి అనువుగా ఉంటాయి. పలుకులో కుదురుగా యిమిడిపోతాయి. అవేమంటే - గౌరవం, న్యాయం, బాధ్యత, స్వేచ్ఛ, కరుణ, ఆశ....." వ్యాసారావు యిక ఆగకుండా వెళ్ళిపోయాడు.

✿ ✿ ✿

వేదగిరి అనుకున్నట్లేమీ జరగలేదు వార్డెన్ ద్వారా కబురందుకున్న ప్రభావతి హుందాగా బదులిచ్చింది - ఒకరోజు గడువు తర్వాత వ్యాసారావుని కలుసుకోవడానికి ఒప్పుకుంటున్నానని.

శిథిలావస్థకు లోనయిన బ్రిటిష్ వాళ్ళకాలం నాటి కిచెన్ హాలులో వాళ్ళిద్దరూ కలుసుకున్నారు - ఒక లేడీ వార్డెన్ సహకారంతో.

కోడు విరిగి ఒరిగిపోయిన బెంచీపై కూర్చుంటూ వ్యాసారావు వేసిన మొదటిప్రశ్న - "నన్నెప్పుడైనా చూసారా ?" ఉ - అని ఊరకుంది ప్రభావతి. "నా గురించి యేదైనా విన్నారా?"

"కొద్దిగా విన్నాను. మీ లవర్ భర్తని కొట్టి చంపారని. మరి నాకెందుకే మీరు మంచివారని పించింది."

"వివాహేతర సంబంధంలో పడి హంతకుడిగా మారిన ఒక వ్యక్తి మంచివాడని యెలా



బందరులో ఆంధ్ర సారసత్వసమితి ఆధ్వర్యంలో తెలుగు కథకువందేళ్ళు సభ నిర్వహించింది. సభలో ఎడమనుండి దొండపాటి దేవదాసు, పెద్దిభొట్ల సుబ్బరామయ్య, డా॥బోయిన వెంకటేశ్వరరావు ఐ.ఎ.ఎస్, కొట్టి రామారావు, డా॥ మాదిరాజు, సోమంచిరామం పాల్గొన్నారు. పెద్దిభొట్ల సుబ్బరామయ్య కథ నాటి నుండి నేటివరకు పై చక్కని ప్రసంగం చేశారు.

అనుకున్నారు ?"

"బాగున్నారు ! అనుకోవడం ఊహించడమంతా మనసుకి సంబంధించిన విషయం. అసలు మనసు మన మాట వింటే కదా ! అప్పుడప్పుడు అది అలాగే చెప్తుంది లెండి. ఆ మాటలు వస్తే నేను మాత్రం తక్కువ తిన్నానా ! నా సవితినీ వాళ్ళ వేపు వాళ్ళనూ కొట్టి ఆస్పత్రిపాలు చేయలేదూ ! ఇక మీ విషయానికివస్తే- జైలరు తోటలో, ఆస్పత్రి ఆవరణలో ఎంతో మంది లేడీ ప్రిజనర్లు ఉండగా, నాతో మాత్రం మీకు మాట్లాడాలని యెందుకు అనిపించింది?" ఆమె వేసిన యెదురు ప్రశ్నకు వ్యాసరావు జవాబివ్వలేదు. ఆలోచిస్తూ ఉండి పోయాడు." చూడండి రావుగారూ! ఇక్కడ ఆలోచిస్తూ కూర్చునే తీరిక యెవరికీ లేదు. కాని విషయాన్ని యిప్పటికిప్పుడే బ్రద్ధలు గొట్టినట్లు చెప్పేస్తున్నాను. నేనే మగాణ్ణీ నమ్మే స్థితిలో లేను. నేను మీకు చేరువకాలేను. అది మరచిపోండి.

"కాని నేనా ఉద్దేశ్యంతో పిలవలేదు."

"మొదట్లో మగాళ్ళు అలాగే నాలికను నాజూగ్గా దొర్లిస్తారు. కడపటికి యెక్కడ చేరాలో అక్కడికే చేరతారు. ఆడామగా సంబంధమంటే అదే కదా !" దూకుడుగా జలపాతంగా వచ్చిన ఆవిడ మాటల్ని నిదానంగా విన్నాడు వ్యాసరావు. ఆ తరువాత బదులిచ్చాడు – "మీ గురించి నేను విన్నాను ప్రభావతీ ! నేను మిమ్మల్ని ఆ అభిప్రాయంతో పిలవలేదు. ఒక ముఖ్యమైన కార్యం మీ వల్ల జరగవలసి ఉంది." అది విని ప్రభావతి కనురెప్పల్ని రెపరెపలాడించింది. అప్రయత్నంగా రెండడుగులు వెనక్కి వేసింది. "నన్నేదో మరోనేరంలోకి దింపాలని ప్లాను వేసుకున్నారా?" అతను తల అడ్డంగా తిప్పుతూ లేచి ఆమెను సమీపించాడు. "వృత్తిరీత్యా గాని మనస్తత్వరీత్యా గాని నేను క్రిమినల్‌ని కాను. పరిస్థితుల్లో కొట్టుమిట్టాడి యిక్కడకు చేరాను. అంతే ! కొన్ని రోజులుగా గమనిస్తున్నాను. మానసికంగా మిమ్మల్ని వెంబడిస్తున్నాను. ఎందుకో మిమ్మల్ని నమ్మాలనిపించింది నా ముగ్గురు ఆడకూతుళ్ళ ఆలనా పాలనా మీకు అప్పగించాలనుకుంటున్నాను".

"వాళ్ళమ్మ లేదా ?"

"వాళ్ళమ్మ గాని బ్రతికుంటే ఈ ప్రసక్తే రాదు కదా ! వయోవృద్ధురాలైన మా అత్తగారే చూసుకుంటున్నారు. నేడో రేపో ఆమె రాలిపోవచ్చు. "అంతలో బయట తచ్చాడుతున్న లేడీ వార్డెన్ వచ్చి టైమవుతూందని జ్ఞాపకం చేసింది. జ్ఞాపకం చేస్తూ విసుర్లు గుప్పించింది" – ఇంతకూ మీరిక్కడికి వచ్చింది ఊసులాడటానికా ! ఇదేమన్నా లవర్స్‌పార్కు అనుకుంటున్నారా? పని త్వరగా కానిచ్చి బయట పడండి" ప్రభావతి అలాగేఅంటూ ఆవిణ్ణి సాగనంపి, ఎట్టకేలకు ఆలోచనల్ని ఓ కొలిక్కి తెచ్చుకుంటూ అంది – "మీరేదో సీరియస్ విషయం మాట్లాడ బోతున్నారనుకుంటాను. చెప్పండి" అప్పుడు వ్యాసా రావు అనుకోని విధంగా ఆమె భుజంపైన చేతి నుంచాడు.

"నువ్వెళ్ళి మా యింట్లో ఉండాలి."

"ఇప్పుడా ! జైలు నుండి తప్పించుకునా !"

"కాదు. విడుదలైంతర్వాతనే ! నా ముగ్గురు కూతుళ్ళనూ మా అత్తగారే తడబడుతూ తొట్రుపడుతూ చూసుకుంటుంది నువ్వెళ్ళి మా అత్తగారికి విరామం యివ్వాలి. మరణించిన మా ఆవిడ స్కూలు మేటువని పరిచయం చేస్తూ ఉత్తరం పంపిస్తాను. దానినకలు నీకందిస్తాను. అక్కడికి చేరగానే నీ పర్సనల్ అకౌంటులోకి యాభైవేలు చేరేటట్లు యేర్పాటు చేస్తాను. మా ఫ్యామిలీ లాయర్ ద్వారా మరో మూడు లక్షలు అందుతాయి. ప్రతినెలా మేడ యింటి బాడుగ వస్తుంది."

"మీరు వచ్చేంత వరకూ మీ ముగ్గురమ్మాయిలనూ చూసుకోవాలి. అంతేనా !"

"నేనెప్పుడు వస్తానో నాకు తెలియదు. అసలు నేను విడుదలవుతానో లేదో కూడా తెలియదు. సెషన్సు కోర్టులో అప్పీలు పెండింగులో ఉంది. కావాలనిపిస్తే నీ భర్తను కూడా తెప్పించుకోవచ్చు. అందరికీ చేదోడు వాదోడుగా ఉంటాడు. అయితే నువ్వునాకొక మాట యివ్వాలి. ముగ్గురమ్మాయిలనూ నీ స్వంత కూతుళ్ళలా చూసుకోవాలి." అది విని ఆమె దీర్ఘంగా నిట్టూర్చింది. కనుకొలకలు తుడుచుకొని, కాసేపు మౌనంగా ఉండిపోయి, నిదానంగా అంది – "నా ఆలోచనంతా మీరివ్వబోయే డబ్బు మొత్తం గురించి కాదు. అసలు విషయం ఒకటుంది. అదెలా చెప్పాలా అని తటపటాయిస్తున్నాను.

"పర్వాలేదు. ఏదైనా చెప్పు. సావధానంగా వింటాను."

"నా పెళ్ళి చెల్లదని ఫ్యామిలీ కోర్టు యిప్పటికే తీర్మానించింది. కోర్టువారు మరో విధంగా తీర్మానించిన ఫలితంలో మాత్రం వ్యత్యాసం ఉండదు. ఎందుకంటే నాకు భర్త అనే వాడొకడుంటే నన్ను విడిపించుకు పోవడానికి ప్రయత్నిస్తాడు కదా! ఇంతవరకూ నన్ను చూడటానికి కూడా రాలేదు. ఇక రెండవ విషయం. ఇది విని షాక్ అవకండి. నా అసలు పేరు ప్రభావతి కాదు. ఆ మాటకు వస్తే నేను మీ మనిషినే కాదు".అంటే? – అన్నట్టు చూసాడతను. "అంటే – నేను మీ హైందవ స్త్రీని కాను. నా అసలు పేరు ఉన్నిసా బేగం. నేను ఒక హిందువుని ప్రేమించి పెళ్ళి చేసుకున్నాను కాబట్టి అతడికి యిష్టమైన కొత్తపేరు పెట్టుకున్నాను. అందరిలా నుదుట బొట్టు పెట్టుకోవడం చూసి మీరు ఈ విషయం గమనించలేదు." "నిజం చెప్పినందుకు థేంక్స్ కాని నాకు కావల్సింది మత సంబంధాల ప్రసక్తి కాదు. నిబ్బరమూ నిర్భీతిగల ఓ స్త్రీ అనుబంధం. అయినా – నేరచరితగల మనబోటి ఖైదీలకు మత ఆచారాలతో యేం పనిలే! మాటలో మాటగా మరొకటి చెప్పాలి. నీకు యాభై వేలు చాలకపోతే చెప్పు – ఇంకేదైనా యివ్వడానికి యేర్పాటు చేస్తాను. బంధుత్వాలు ఉన్నవాళ్ళు ఆనాటి బంధుత్వాలను గుర్తు చేసుకుంటూ వస్తారు కొందరు. ఏమీ లేనివాళ్ళు కూడా సంబంధాలను కల్పించుకొని వస్తారు. వాళ్ళందర్నీ సంభాలించుకోవాలంటే వెనుక పట్టు ఉండొద్దూ !" అది విని ప్రభావతి దరహాసం చేసి, కొద్ది సేపు ఊరకుండిపోయి ఎట్టకేలకు గేటువేపు కదులుతూ అంది – "మీరు నన్ను నమ్మి అప్పజెప్ప బోతూన్న బాధ్యత చిన్నదేమీ కాదు. మామూలు విషయం అంతకంటే కాదు. నన్ను నిదానంగా ఆలోచించుకోనివ్వండి. మూడు రోజుల తరువాత కలుసుకొని చెప్తాను – నాకింకేమైనా కావాలేమోనని. మనం మళ్ళీ కలుసుకోవడానికి యేర్పాటు చేయండి"

✿ ✿ ✿

మూడు రోజుల తరవాత వేదగిరి మార్గదర్శకత్వంతో ఇద్దరూ అదే పాడుపడ్డ కట్టడంలో అదే సమయాన ఏకాంతంగా కలుసుకున్నారు. మొన్నలాగే ఒక లేడీ వార్డెన్ బయట కాపలా కాసింది – త్వరగా ముగించమని పురమాయిస్తూ.

"రావుగారూ ! మీ దృక్పథం నాకు బాగా నచ్చింది. మీపైన పరిపూర్ణమైన విశ్వాసం కలిగింది. మీ మాటపైన గురి కుదిరింది. ఇక మీరు చెప్పండి – నా పైన మీకు పూర్తినమ్మకం కలిగింది కదూ !"

"భలే బాగున్నారు ! రామాయణమంతా విని రాముడికి సీత ఏమికాను- అని అడుగుతున్నట్లుంది."

"నేనడుగుతున్నది అప్పటి మాట గురించి కాదు, నేటి మాట – ఇప్పటి మాట !"

"అలాగే చెప్తాను. నీపై పరిపూర్ణ విశ్వాసం ఉంది. సరేనా?"

"నన్ను నా స్వంతకూతుళ్ళలా చూసుకోమన్నారు చూడండి – ఆ ముగ్గురమ్మాయిల పైనా ప్రమాణం చేసి చెప్పండి"

"అలాగే ప్రమాణం చేసి చెప్తున్నాను."

"అలాగయితే మీ యింట్లో కలకాలం నిబ్బరంతో మనుగడ చేయగల స్థానం యిప్పించండి. ఇప్పిస్తారా?" ఇప్పిస్తానని బదులిచ్చాడతను. "అయితే ఇది అందుకోండి !" అతడు తేరిపార చూస్తూ నిల్చున్నాడు. ప్రభావతి – అలియాస్ – ఉన్నిసా బేగం చేతిలో పుస్తెల తాడు వ్రేలాడుతోంది. వ్యాసారావు దానిని నిశ్శబ్దంగా అందుకొని కొన్ని క్షణాలు అరమోడ్పు కళ్ళతో ఆలోచిస్తూ ఉండిపోయి, ఆమె మెడచుట్టూ మూడు ముళ్ళు గట్టిగా బిగించాడు.